పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో సాగర్ జలాశయం



- 589.50 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జలాశయం నీటి మట్టం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది.ఎగువ శ్రీశైలం జలాశయం నుండి 1,30,347 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి కొనసాగుతుంది.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 310.2822 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,232 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 7086 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8629 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 47,347 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

చెరువు గట్టు హుండీ ఆదాయం రూ. 36,59,950

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మండల పరిధిలోని. చెర్వుగట్టు లో గల శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, లో భక్తుల సమర్పించిన.కానుకల హుండీని గట్టుకింద అమ్మవారి ఆలయ హుండీలు , గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. . గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.4,51,460లు, గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 32,08,490 లు మొత్తం 60 రోజులకు గానురూ. 36,59,950లు వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారిఎస్. నవీన్ తెలిపారు., ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు బి. సుమతి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్.డి.ఎఫ్.సి., నల్లగొండ బ్రాంచి బ్రాంచి సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో... ఆశావహుల హడావుడి...



- వీలైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్రానికి లేఖ రాసిన కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ
- ఒక్కొక్క పంచాయతీ లో నలుగురు నుంచి ఎనిమిది మందివరకు ఆశావాహులు
- నియోజకవర్గంలో 184 పంచాయతీలు

పంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనతో ఆశావాహులలో జోష్ పెరిగింది. సర్పంచుల పదవీకాలం పూర్తై ఆరు నెలలు అయ్యింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ల పదవీకాలం జూన్ 5న ముగిసిన విషయం తెలిసిందే. పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్ణయిస్తామని ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.దీంతో పల్లెల్లో ఎన్నికల సందడి ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావహులు ఇప్పటికే ప్రజలను, ఆయా గ్రామాలలో మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.

నవతెలంగాణ -పెద్దవూర

సాగర్ నియోజకవర్గంలో పెద్దవూరలో 26,అనుముల 26,తిరుమలగిరి సాగర్ 34,నిడమానూరు 29,త్రిపురారం 32,గుర్రం పూడ్ 37 మొత్తం 184 పంచాయతీలు ఉన్నాయి.



గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు? మారకపోతే ఎవరు? పోటీచేయాలని దీనిపై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒక్కొక్క పార్టీ నుండి నలుగురు లేదా ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువ ఆశావహులు పోటీ చేసేందుకు ఉత్సాహపడుతున్నారు .గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీలో గెలవాలని చూస్తోంది అనే సమాచారం. పెద్దగూడెంలో 6గురు, కొత్తలూరు 5,పెద్దవూర 7గురు,పులిచర్ల 5, నాయినవానికుంట తండాలో 4,జయరాం తండాలో, 4,పర్వేదుల 5,పాల్తీ తండాలో 4 చింతపల్లి లో5,తుంగతుర్తి లో 6, చలకుర్తి లో 5గురు, ఉట్లపల్లి 5,పోతునూరు లో 0,మండలం లో అతి చిన్న గ్రామ పంచాయతీ పినవూర లో 4, కోమటి కుంట తండా లో 5,పర్వేదుల 4,పాల్తీ తండాలో 5,పొట్టే వానితాండో 4, నీమానాయక్ తండాలో 5,కుంకుడు చెట్టు తండాలో 4,చింతపల్లి లో 5,కొత్తలూరులో 6,తెప్పల మడుగు,లింగంపల్లి లో 4 గురు, వెల్మ గూడెం లో 8మంది, బసిరెడ్డి పల్లి,గర్నెకుంటలో 5గురు పోటీలో ఉంటున్నట్లు సమాచారం.

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువత కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో నిలబడి గెలవాలని గత కొద్దిరోజుల క్రితం అనుముల మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి చర్చించినట్లు తెలిసింది. తాజా, మాజీలు కొత్త వ్యక్తులు సర్పంచ్ పదవీకి పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు. స్థానిక సంస్థలు ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత భావించింది. ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం బీసీ జన గణన చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలిస్తే పదిహేను శాతం ఎస్సీలకు,ఆరు శాతం ఎస్టీలకు,24 శాతం బీసీ రిజర్వేషన్లను ఇప్పటికే అమలై ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఓసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి.

ఎన్నికలు నిర్వహిస్తేనే 15 వ ఆర్థిక సంఘం నిధులు

క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆ పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. ఆరు నెలల దాటినా పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీలకు కావలసిన నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామపంచాయతీలో ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలకు కావాల్సిన నిధులు రాకపోవడంతో పాలన కుంటుపడింది.

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ నెలలో ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో గ్రామాలలోని పంచాయతీ ఎన్నికలు త్వరలో జరుగ నున్నట్లు తెలుసుకున్న ఆశావహులతో గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది.

రాష్ట్రానికి లేఖ రాసిన కేంద్ర పంచాయతీరాజ్ శాఖ

రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ లేఖకూడా రాసింది.రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నందున కేంద్రం నుంచి నిధులు విడుదల కావాలంటే ఎన్నికైన స్థానిక పాలనా వ్యవస్థ ఉండడం అనివార్యం కావడంతో కేంద్రం ఈ లేఖ రాసినట్టు రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. వాస్తవానికి సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఒకే సారి నిర్వహించాలని తొలుత రాష్ట్ర ప్రభుత్వం భావించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్ చిక్కు లున్నందున రాష్ట్ర బీసీ కమిషన్, పంచాయ తీరాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో ఇప్పటికే సీఎం సుదీర్ఘ రివ్యూ నిర్వహినట్లు తెలుస్తుంది.మూడు విభాగాల అధికారులకు వర్క్ డివిజన్ చేసి వీలైనంత తొందరగా ఎన్నికల నిర్వహణపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇక సీఎం విదేశీ టూర్ ముగించుకుని వచ్చిన తర్వాత దీనిపై సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది.

గర్భిణులకు అవసరమైతే తప్ప.. ఆపరేషన్ చేయించొద్దు

- కాసులకు కక్కుర్తి పడి ప్రయివేటు హాస్పిటలకు పంపిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

గర్భిణులకు అవసరమైతే తప్ప ఆపరేషన్లు చేయొద్దని కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహన్ని ఆయన అకస్మిక తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి రోగులు , బాలింతల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏఎన్ఎం , ఆశావర్కర్లకు ఏర్పాటు చేసిన అవగాహనాసదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని అమాయక ప్రజలను మోసం చేసి డబ్బు దోచుకునేందుకు సాధారణ డెలివరీ కావాల్సిన గర్భిణులకు ఆపరేషన్ చేసి వేల రూపాయలు దనుకుంటున్నారని అన్నారు. గ్రామాలలో 100 లో 65 మంది గర్భిణులకు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎఎన్ఎంలు, అశాలు సాధారణ డెలివరీ కోసం గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రయివేటు అసుపత్రులు ఇచ్చే కమీషన్‌కు కక్కుర్తి పడి ఆరోగ్య సిబ్బంది వారిని ప్రయివేటు ఆస్పత్రులకు పంపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆలా జరిగితే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వైద్య సేవ చాలా గొప్ప సేవ అని అన్నారు.ప్రభుత్వ జీతం తీసుకుంటున్నందుకు ప్రజలకు మేలైన సేవలు అందించాలన్నారు. కరోనా సమయంతో వైద్యాధికారుల కంటే ఎఎన్ఎం, ఆశా వర్కర్ల పాత్ర కీలకమని కొనియాడారు. గ్రామాలలో 13, 14 ఏండ్ల వయస్సు గల విద్యార్థులే ఎక్కువ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వారిపై ఎఎన్ఎంలు, ఆశా



వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కదలికలను పరిశీలించి మత్తురే బానిసైన విద్యార్థుల తల్లిదండ్రులు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించి 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్సీ బాలుర వసతిగృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కల్పించాలని మండలాధికారులకు సూచించారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ శ్రీనివాస్, ఎంపీడీవో పూజ, తహశీల్దార్ నరేందర్, వైద్యాధికారులు నర్మధ, మాదురి, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఎంపీఓ, సుపర్వేజర్లు, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ జీవితబీమాతో కుటుంబాలకు ధీమా

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



శ్రీరామ్ జీవిత బీమా పొందిన పాలసీ దారులకుటుంబాలకు ఆర్థిక ధీమా కల్పిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ధనావత్ రవీంద్ర నాయక్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఏజెంట్ పాలుట్ల బాబయ్య ద్వారా జీవితబీమాపాలసీ తీసుకొని ఈ ఏడాది మార్చిలో మృతిచెందాడు.. మృతుని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అందించిన బీమా మొత్తం 61 లక్షల 20వేల రూపాయలను నామిని అయినా అతని భార్య ధనావత్ సక్కుబాయి బ్యాంకు ఖాతాలో జమచేశారు. ఆ బీమా చెక్కును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందినట్లయితే మరణాంతరం పాలసీదారుల కుటుంబాలకు ఆర్థికపరమైన ధీమాను కల్పించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రవేశపెట్టినపాలసీలు లాభదాయకంగా ఉండడం అభినంద నీయమన్నారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ డివిజనల్ మేనేజర్ పెండ్లి రాజిరెడ్డి, సేల్స్ ఆఫీసర్ పాలుట్ల బాబయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ముండ్లగిరి కాంతయ్య , తోపాటు శ్రీరామ్ జీవిత భీమా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్స్, ఏజంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తే ప్రభుత్వ పథకాలు కట్

- జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మాదకద్రవ్యాల (డేగ)నిర్మూలనలో భాగంగా రైతులు తమ పంటలతో పాటు గంజాయి పంటను సాగు చేస్తే భవిష్యత్ లో ప్రభుత్వ పథకాలైన రైతుభీమా,రైతు భరోసా, రుణమాఫీ వంటివి వర్తించవని జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్ హెచ్చరించారు.నార్కట్ పల్లి రైతు వేదిక, ప్రాంగణములోజిల్లాలోని వ్యవసాయి. అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనలో ఆయా మండల పోలీస్ అధికారుల భాగస్వామ్యంతోవ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట సాగులో భాగంగా గంజాయి, తదితర పంటల సాగు చేస్తున్నట్లయితే విస్తరణ అధికారులు ఇందులో ఆ పంట వివరాలను పంటనమోదులో పొందుపర్చాలన్నారు. తద్వారాఅలాంటి రైతులకు భవిష్యత్ లో ప్రభుత్వ పథకాలైన రైతుభీమా,రైతు భరోసా, రుణమాఫీ వంటివి వర్తించవని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల సేవించడం వల్ల యువత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాటుపడుతున్నారన్నారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక ఎస్ఐ క్రాంతి కుమార్, ఎస్ఐ నర్సిరెడ్డి, నడిరేకల్ ఏడిఏ రామారావునాయక్ (ఎఫ్ టి సి) రైతుశిక్షణా కేంద్రం ఏడ ఏ (వీరప్ప, మండల వ్యవసాయి అంకారి, ఎడవల్లి గిరిప్రసాద్అన్ని క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.

ఒంటేపాక ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులు

నవ తెలంగాణ -నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఒంటెపాక వెంకన్న, నాలుగో తరగతి పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెపాక సోమేశ్ మాతృమూర్తి ఒంటెపాక ఎల్లమ్మ దశదినకర్మ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -చిట్యాల



కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మంగళవారం చిట్యాల మండలంలోని వెలిమినేడు సమీపంలో గల శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు .అనంతరం వాహన పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నిఖిల్ శర్మ ఆలయ అధికారులు మల్లారెడ్డి ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అవంతిపురం ఎస్‌బీఐ శాఖను తరలించొద్దు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ఎస్‌బీఐ శాఖను మార్చవద్దని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 12 ఏండ్ల మండలంలో అవంతిపురం వద్ద నూతనంగా మార్కెట్ యార్డ్ నిర్మించారని రైతుల సౌకర్యం కోసం మార్కెట్ యార్డ్ లో బ్యాంకు ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ బ్యాంకు ఏర్పాటు చేయడం వల్ల మార్కెట్ యార్డులో జరిగే లావాదేవీల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అదే విధంగా బ్యాంకు పరిధిలోని బాధలపురం అవంతిపురం యాద్గారిపల్లి, ఊట్లపల్లి, కాల్వపల్లి, ఎర్ర రావుల పాడుతాండ, సుబ్బారెడ్డి గూడెం, ఆళ్లగడప, ముకుందాపురం, కల్లూరు, పెంచికల్ దీన్నే, సోమారం, బూరుగుపూడి తండా, చింతకుంట, బోదెలదిన్నె, చిల్లేపల్లి, ములకకాలువ, రాయని పాలెం, జాలువాయి తండా తో పాటు అనేక గ్రామాలు రైతులకు ఖాతాదారులకు ఈ బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడం,బంగారం కుదువబెట్టుకుని ఋణం ఇవ్వడం లాంటిది, బాగా పనిచేస్తుందని చెప్పారు. అయితే గత సంవత్సరం నుంచి బ్యాంక్ సక్రమంగా పనిచేయడం లేదని, రైతులు వినియోగదారులు చాలా అవస్థ లు పడుతున్నారని ఆరోపించారు. ఎలుకలు వైర్లు కొరకడం వలన సిస్టమ్ దెబ్బతిన్నదని సంవత్సరం నుంచి బ్యాక్ సిబ్బంది కూడా నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు.ఉన్నతిధికారులు స్పందించి బ్యాంకు సిస్టమ్స్ రిపేరు చేయాలని కోరారు. అవసరమైతే అవంతిపురం, ఆలగడపలో శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలోతుమ్మల సత్యనారాయణ చౌదరి, ఇంద్రపల్లి బుచ్చిబాబు, గోవిందరెడ్డ్, రంజాన్ సైదులు నర్సయ్య,, సునిల్ తదితరులు పాల్గొన్నారు.





వీడీఎస్ కోఆర్డినేటర్ భాషాకు సన్మానం

నవతెలంగాణ- దేవరకొండ

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ లావుడి భాష నాయక్ ను ఘనంగా సన్మానించారు. సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గతం 35 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో అనేక సమస్యల మీద పోరాటాలు, సంస్థ ద్వారా ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్, కుట్టుమిషన్ల శిక్షణ, తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కులవత్తుల పైన అవగాహన కార్యక్రమాలు కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థి విద్యార్థులకు ,నిరుద్యోగులకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సన్మానించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మికొర్ర కిషన్ నాయక్,గౌరోజి బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ చారి, ఇనిస్టిట్యూట్ విద్యార్థినులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య అటెండర్స్‌కు వేతనాలు పెంచాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



మండల మహిళా సమాఖ్య లో అటెండర్స్ గా పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం 18వేలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూజిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల మహిళా సమాఖ్యలో పనిచేస్తున్న అటెండర్స్ కు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మండల మహిళ సమాఖ్య లు ఏర్పడిన నాటి నుండి కొంతమంది. 20 సంవత్సరాలుగా కొంతమంది తక్కువ వేతనాలతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తున్నారన్నారు. జిల్లాలో అటెండర్స్ కి 2వేలు నుండి 6వేలు వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఈ వేతనాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, యూనిఫాం క్యాజువల్ సెలవులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పులకరం నారాయణ, జిల్లా నాయకులు ఉల్లెందుల సైదులు, సైదమ్మ, నాగమ్మ, ఎల్లమ్మ కమలమ్మ,సరిత, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలును గుత్తే దార్లకు అప్పగించొద్దు

కేతపల్లి : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలను గుత్తి దారులకు అప్పజెప్పవద్దని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా యోచిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని హరే రామ హరే కృష్ణ అనే ఫౌండేషన్ కు అప్పజెప్పడం వల్ల ఈ పథకంపై ఆధారపడిన అనేక పేద కుటుంబాలు తమ జీవనం సాగిస్తున్న వారందరికీ ఇప్పుడు ఉపాధి లేకుండా పోతుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థ లకు అప్ప చెప్పే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని యధావిధిగా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్న వారికే ఆ పథకంలో నిధులు పెంచి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

కాలువలకు సాగునీటిని వెంటనే విడుదల చేయాలి

- లేదంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఏఎంఆర్పి కాలువ ద్వారా నల్లగొండ నియోజకవర్గంలో కనగల్ తిప్పర్తి నల్లగొండ మాడుగుల పల్లి మండలాలకు చెందిన డి 25, డి 37,డి39,డి 40, కాలువలకు సాగునీరు వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతేడాది కాలంగా ఎమ్మార్పీ కాల్వ ద్వారా నియోజకవర్గ రైతులకు సాగునీరు అందకపోవటంతో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సాగర్ ద్వారా ప్రస్తుతం వందల టీఎంసిల నీరు వృథాగా సముద్రం పాలవుతుందని ఆరోపించారు. అయినప్పటికీ ఏఎమ్మార్పీ కాలువల ద్వారా సాగునీరు అందించకపోవడంతో ఇప్పటికే నారుమళ్లు పోసుకున్న రైతులు నిరందక తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సీజన్‌కు ముందే పంపు రిపేరు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యంతో, అధికారులు అలసత్వం తో తీవ్ర జాప్యం చేసి ఆగస్టు మాసం వరకు కూడా నిరంధించలేక పోయారన్నారు. ఈ విషయంపై జిల్లాకు చెందిన మంత్రులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. స్థానిక మంత్రి విదేశాలలో కాలం గడుపుతూ మాటలతో కోటలు కడుతున్నారు కానీ, చేతలు గడప దాడటంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఏ ఎంఆర్పి కాల్వలకు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేయాలని, లేనిపక్షంలో తాము రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని,ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అదేవిధంగా తమ పార్టీ హయాంలోనే ట్రయల్ రన్ నిర్వహించిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కూడా నీటిని విడుదల చేసి అక్కడ చెరువులు నింపాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీలు కరీం పాషా, నారబోయిన బిక్షం, బొజ్జ వెంకన్న, మాజీ జెడ్పిటిసిలు యాదగిరి, తుమ్మల లింగస్వామి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, కొండూరు సత్యనారాయణ,జమాల్ ఖాద్రి ఎడవల్లి సింగిల్ విండో చైర్మన్ ధోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్ మెరుగు గోపి,నల్గొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ లు, కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ, సింగం మల్లేష్, కార్యదర్శి బడుపుల శంకర్, మెండు మణిపాల్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పాఠకుడిని తనలో లీనం చేసుకునేదే పుస్తకం'



నవతెలంగాణ-కోదాడరూరల్

పాఠకుడిని తనలో లీనం చేసుకునేదే పుస్తకం అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాలను సందర్శించి ఆయన మాట్లాడారు. పుస్తక ప్రదర్శనశాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాన్యుడి ఆయుధం పుస్తకమని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శనశాలలో పోరాట యోధుల చరిత్రలు, సాహిత్యంకు సంబంధించిన పుస్తకాలు, కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఇంకా అనేక పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనశాలలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పుస్తక ప్రదర్శనశాలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ డివిజన్ యాడ్స్ ఇంచార్జ్ పురుషోత్తం, పుస్తక ప్రదర్శనశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై కత్తితో దాడి



నవతెలంగాణ-చిలుకూరు

ఓ వ్యక్తి కత్తితో మహిళపై దాడి చేసిన ఘటన మండల పరిధిలోని రామచంద్రానగర్, ఆర్లగూడెం గ్రామల మధ్య అయ్యప్ప టెంపుల్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆర్లగూడెం గ్రామానికి చెందిన ఆరే సైదా బాబు పక్క గ్రామమైన రామచంద్ర నగర్ గ్రామానికి చెందిన దొంగరి సంధ్యను రెండు గ్రామాల మధ్య ఉన్న అయ్యప్ప టెంపుల్ దగ్గర కాపుకాచి కత్తితో దాడి చేయగా పలువురు గ్రామస్తులు వచ్చి నివారించి సంధ్యను హుటా హుటిన కోదాడ ప్రజావైద్యశాలకు తరలించారు బంధువులు చిలుకూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. గతంలో పొలం దగ్గర పంచాయితీలు ఉండడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. గతంలో గ్రామంలో సైదబాబు కత్తితో ఆవును పొడిచిన తీరు సొంత పెదనాన్న భార్యను స్కూటర్‌తో గుద్దిన ఘటనలకు పాల్పడినట్లు తెలిపారు. సైదబాబు మానసిక పరిస్థితి బాగాలేదని కొంతమంది అంటున్నారే తప్ప అతను మానసిక పరిస్థితి బాగానే ఉన్నదని కావాలనే చేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత.. అలుపెరుగని పోరాట యోధుడు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌తో ముఖాముఖి..

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్ర. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం ఎలా ఉంది ?

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు ఏర్పడింది. రాష్ట్రంలో పంటలు ఎండిపోయి, కనీసం త్రాగునీరు దొరికే పరిస్థితి లేదు. కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండేవి కాంగ్రెస్ పాలనలో కనీసం ఒక్క పంటకు కూడా నీరు ఇచ్చే పరిస్థితిలో లేదు. అమలకు సాధ్యం కానీ హామీలతో, రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి నేడు హామీల అమలు మరిచారు.

ప్ర. కాంగ్రెస్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంది ?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదలైన నిధులతోనే పనులు కొనసాగిస్తున్నారే తప్ప కొత్తగా విడుదలైన నిధులు ఏమీ లేవు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి నిరోధకులు, వర్గపోరు. నియోజకవర్గంలో అప్పుడే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ఉంది.



ప్ర. టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం, నియోజకవర్గం ఎలా ఉండేది ?

కేసీఆర్ హయాంలో టీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిలా చేసిన ఘనత తెలంగాణ కేసీఆర్‌దే. కేసీఆర్ పాలనలో సాగు త్రాగునీరుతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్ నిరంతరాయంగా అందించాం. కాంగ్రెస్ పాలనలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ను 2000 లకు చేసిన ఘనత కేసీఆర్‌ది. 2014కు ముందు నియోజకవర్గంలో ఆసరా పెన్షన్ దారులు 10,000 మాత్రమే.. నేడు 50 వేల మంది లబ్దిదారులు ఉన్నారు. కేసీఆర్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం బీడు భూములతో, కరువు కాటకాలతో, హత్యారాజకీయాలతో రక్తం ఏరులై పారేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నియోజకవర్గం సస్యశ్యామలంగా మారింది. దళిత బంధు పథకం ద్వారా రూ.240 కోట్లు, రూ.20 కోట్లతో గోడౌన్ల నిర్మాణం, రూ.6 కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణాలు, సమభావన సంఘాల మహిళల కోసం రూ.525 కోట్లు, మొత్తం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 1955.71 కోట్ల రూపాయలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.3446.96 కోట్లు.. మొత్తం 5402.67 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు.

ప్ర. నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఆత్మగౌరవంతో ఉద్యమించా.. నన్ను అధినేత కేసీఆర్ గుర్తించి చట్టసభల్లో అవకాశం కల్పించారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు దీవెనలతో రెండుసార్లు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందా. నియోజకవర్గంలో రూ.5402.67 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. ఎన్నికల్లో గెలుపోటములు సహజం నియోజకవర్గ అభివృద్ధి కోసం, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తా.

తడిపొడి వానలతో రైతుల తంటాలు

- మురిపించి ఒరుపిస్తున్న వానలు
- మబ్బులు కమ్మినా.. ముసురు చినుకులే పడుతున్న వైనం
- అడుగంటిన భూగర్భజలాలు.. ఆగి ఆగి పోస్తున్న బోర్లు
- గత నాలుగు రోజులుగా తీవ్రంగా పెరిపోయిన ఉష్ణోగ్రతలు
- వరిపంట చేతికొస్తుందా ? అన్న సందేహంలో రైతన్న



నవతెలంగాణ-మునగాల

ఈ ఏడాది వానలు సమృద్ధిగా పడతాయని ఆశించిన రైతన్నల కలలు కల్లలుగా మిగిలిపోయాయి. తడి పొడి వానలే కురవటంతో రైతులకు తంటాలు పప్పడం లేదు. ఈ వాన కాలంలో సరైన వానలే కరువైయ్యాయి. వర్షాలను నమ్ముకున్న రైతులకు నిరాశే మిగిలింది. ఆకాశంలో దట్టంగా మబ్బులు కమ్మినా ముసురు చినుకులే రాలి ఉసూరు మనిపిస్తున్నాయి. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. చెర్వులు కుంటల్లోకి చుక్కనీరు చేరలేదు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. బోరు బావుల్లో నీరు తగినంతగా దొరకటం లేదు. వందలాది బోర్లు ఆగాగి పోస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే సాగు చేసిన వరి పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపిం చడం లేదు. మండలంలో నాన్ ఆయకట్టు గ్రామాలే అధికంగా వున్నాయి. గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఈ గ్రామాలకు శ్రీ రాంసాగర్ నీరు అందేది. దీంతో చెరువులు కుంటలు నిండేవి. మరి కొంత భాగం కాల్వల ద్వారా అందే నీటితో వరి పంటలు సాగు చేసుకునేవారు. గ్రౌండ్ వాటర్ కూడా పెరిగి బోర్లలో నీరు లభించేది.

ప్రస్తుతం శ్రీ రాంసాగర్ నీరు విడుదల లేక పోవటంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు.మే నెల నుంచి చినుకులు పడుతు న్నా చెరువుల్లోకి మానెడు నీరు కూడా రాలేదని రైతులు మొత్తు కుంటున్నారు.ఈ ఏడాది మే నెల 1నుంచి ఆగస్టు13 వరకు కురిసి న వర్షపాతాన్ని పరిశీలిస్తే.మే నెల లో 73.6మి.మి వర్షపాతం నమో దైంది.జూన్ నెలలో 282.2 మి.మి వర్షం పడింది. జులై నెలలో 165.5మి.మి ఆగష్టు13 వరకు 92.1మి.మి వర్షపాతం నమోదైనట్లు వర్షపాతం లెక్కలు తెలుపుతున్నాయి. ఈ ఏడాది మంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఐఎండీ రైతులకు మంచి భరోసా ఇచ్చింది. అయినా ఎక్కడ కూడా భారీ వర్షాలు కురిసిన దాఖలాలు లేవు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న జగన్నాధపురం, నర్సింహులగూడెం, రేపాల, విజయరా ఘవాపురం, కలకోవ, మాధవరం, వెంకట్రాంపురం, తాడువాయి, నేలమర్రి గ్రామాల ప్రజలు నీటి ఎద్దడితో సతమతమౌతున్నారు. గత నాలుగు రోజులుగా ఎండలు మండి పోతున్నాయి. ఉబ్బలు అధికమైయ్యాయి. వరి పంటలకు నీటి వినియోగం అధికమైంది. దీంతో వేసిన పంటలు చేతికందుతాయో లేదోనని రైతులు ఆందోళన పడుతున్నారు. మండలంలో నాన్ ఆయకట్టు గ్రామాల్లో బోరు బావులు కింద సుమారు 3వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేసిన రైతులు పరిస్థితి దయనీయంగా ఉంది. శ్రీరాంసాగర్ ద్వారా చెరువులు కుంటలు నింపి తమ పంటలను కాపాడాలని మండల రైతులు కోరుతున్నారు.



నేరుగా ధరణి అర్జీదారుల వద్దకే కలెక్టర్

నవతెలంగాణ-కోదాడ రూరల్

మండలంలో ధరణి సమస్యల పరిష్కారానికి అర్జీలు పెట్టుకున్న అర్జీదారుల వద్దకు నేరుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రెవెన్యూ అధికారులతో కలిసి వెళ్లారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు స్వయంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి రెవిన్యూ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. లబ్ధిదారులను పొజిషన్లో మీరే ఉంటున్నారా ? అని అర్జీ వేసింది మీరేనా ? అని అడిగి తెలుసుకున్నారు. ముందుగా అనంతగిరి మండలంలో ఇరవై ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. హాస్టల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గుత్తేదారులకు సూచించారు. హాస్టల్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ సాయ గౌడ్, ఆర్ఐ రాజేష్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సకినాల సత్తయ్య అనారోగ్యంతో మరణించారు. మంగళవారం ఆయన మృతదేహంపై సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దండవెంకట్ రెడ్డి పార్టీ మండల కార్యదర్శి అవిరే అప్పయ్య మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు గోగులా లింగారెడ్డి, దండెంపల్లి సైదులు, సుంకిరాల జనయ్యా, రాములు, ఎల్. ఓంకార్ పాల్గొన్నారు.



విద్యార్థుల క్రీడల సందడి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో క్రీడలతో విద్యార్థుల సందడి నెలకొంది. దాదాపు అన్ని పాఠశాలల్లోనూ క్రీడలు ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు ఒకవైపు క్రీడలలో పాల్గొంటూనే మరోవైపు తరగతి గదులను సుందరంగా అలంకరించారు. మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, రింగ్ బాల్, క్రికెట్‌తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు క్విజ్ నిర్వహించారు. విద్యార్థులు ఈ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, డైరెక్టర్లు వెంకటగోపాల్, నజీరుద్దీన్ ఉపాధ్యాయ బృందం రమేష్, సురేష్, ఈరోజి, సరిత, స్వప్న, మున్ని, అనిత, సునీత, రాధ, ఉమ తదితరులు అభినందించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండలంలోని లింగాల గ్రామానికి చెందిన కొన్నె రవి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు దొంగరి గోపికృష్ణ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేశారు. అంతకుముందు గ్రామంలో ఇటీవల మరణించిన గార్లపాటి పెద్ద చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, గ్రామంలో మరణించిన ప్రతి కుటుంబానికి ప్రతీ ఆడపిల్ల వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలన్న ఆలోచనతో ఈ సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు, వ్యక్తిగత స్వార్థం కోసం చేయటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాయిరాల వంశీ, మామిడి రాములమ్మ, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భవననిర్మాణ సంక్షేమ బోర్డ్‌లో అవినీతిని అపాలి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని ఏసీఎల్ కార్యాయలంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ నిధులను అనర్హులకు ఇచ్చి వాస్తవమైన బాధితులకు అన్యాయం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అనంతుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కార్మిక శాఖ కార్యాలయంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ నిధులను వాస్తవానికి ప్రమాదంలో గురైన వారికి చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారులు అవినీతికి పాల్పడి దళారుల జేబులు నింపుతున్నారని అయన విమర్శించారు. పేర్లు మార్పిడి, అదారు కార్డులో నెంబరు మార్పులు కోసం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ హైద్రాబాద్ వెళ్ళవలసి వస్తుందనీ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న రెండు కార్మికశాఖ అసిస్టెంట్ లేబర్ అఫీసర్లకు ఎడిట్ అప్షన్ ఇవ్వాలని, 2019 నుండి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను తక్షణమే పరిస్కరం చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో ప్రభుత్వమే షెడ్లు నిర్మించి మరుగు దొడ్లు, మంచి నీరు లాంటి మౌలిక వసతులు కల్పించాలని నెమ్మాది డిమాండు చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యాల్కా సోమన్న, అధ్యక్షులు మల్లయ్య, భాస్కర రెడ్డి, దస్తగిరి, లింగమ్మ, సుజాత, మంజుల, నరహరి, యాదయ్య, రేణుకగంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలి

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో పయనింప చేస్తుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన భూక్య దామోదర్ తన తల్లి భూక్య లక్ష్మి జ్ఞాపకార్థం మంగళవారం స్థానిక ఇమాంపేట మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినిలకు అందజేసిన బెడ్ షీట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. తాను పాఠశాలను దత్తత తీసుకొని ఇప్పటికే 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మూడు లక్షల రూపాయలతో తలుపులు కిటికీలను రిపేరు చేయించడంతో పాటు బెంచీలకు రంగులు వేయించినట్లు వివరించారు. మోడల్ స్కూల్ సమస్యలపై కలెక్టర్కు విన్నవించగా ఆయన ఏడు లక్షలు కేటాయించడం హర్షనియమన్నారు. విద్యార్థులు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని సమాజం అభివృద్ధి చెందితే దేశం బాగుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను మోడల్ స్కూల్ కు కంప్యూటర్ లు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు సాధిస్తారని ప్రిన్సిపల్ చెప్పడం అభినందనీయమన్నారు. పాఠశాలకు మంచి ప్లేగ్రౌండ్, సిసి రోడ్లు, బాస్కెట్బాల్ కోర్టు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ పూలమ్మ ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, దాత భూక్య దామోదర్, ప్రిన్సిపల్ శంకర్ నాయక్, కేజీబీవీ ప్రిన్సిపల్ హుస్నేన బేగం, నాయకులు దేవేందర్, ప్రభాకర్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఇందిరా మహిళాశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న వివిధ స్వయం సహాయక సంఘాలలోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక విభాగం మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా గాంధీ మహిళా శక్తి అవగాహనా సదస్సులో డ్వాక్రా సంఘాల మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలలో పనిచేసే మహిళలు ఆర్థిక వ్యవహారాలలో జాగ్రత్తగా వుంటారని, వారు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది స్వంతంగా వ్యాపారం ప్రారంభించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ ద్వారా తొమ్మిది గ్రూప్ లకు 75 మందికి వ్యక్తిగతంగా 5 కోట్ల 20 లక్షల రూపాయల రుణాలు మంజూరు చేసే అవకాశం వుందని పేర్కొన్నారు. కాబట్టి మహిళలు స్వంతంగా యూనిట్లు పెట్టడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంఛార్జ్ శ్వేత, సిఒలు, ఆర్పిలు, ఎఎల్ ఎఫ్ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

కేఆర్ఆర్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అప్పారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ పరిధిలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా చందా అప్పారావు అదనపు బాధ్యతలు మంగళవారం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలో భాగంగా కేఆర్ఆర్ అటానమస్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పూర్వపు విద్యార్థి చందా అప్పారావు బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని పలువురు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

మౌలిక వసతుల కల్పన హర్షణీయం

- ఎంఈఓ బాలు నాయక్

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం హర్షనీయమని ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సూర్యాపేట సుధాకర్ పివిసి ఇండస్ట్రీ సహకారంతో చైర్మన్ మీలామహదేవ్ చేతులమీదుగా విద్యార్థులకు రూ.40వేల విలువగల గ్రీన్ బోర్డులు బెంచీలు బీరువాలు ఐరన్ రాక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయలక్ష్మికి మండల విద్యాధికారి బాలు నాయక్ అందజేశారు. సామాజికవేత్త, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్, విసి ఇండస్ట్రీస్ సీనియర్ అకౌంట్స్ మేనేజర్ ఆమంచి అచ్యుత శర్మ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ పాల్గొన్నారు.

21 నుంచి వ్యకాస రాజకీయ శిక్షణాతరగతులు



- జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపు

నవతెలంగాణ-దెస్క్

ఆగస్టు 21, 22 తేదీలలో మోతే మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రాఘవపురం ఎక్స్‌రోడ్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. 1934లో పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించిన వ్యవసాయ కార్మిక సంఘం నేడు దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించి పేద వర్గాల హక్కుల కోసం భూమి, కూలి, ఉపాధి హామీ చట్ట రక్షణకై సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశించిన తర్వాత కూలీలకు చేతినిండా పని లేక పస్తులు ఉంటూ పొట్ట చేత పట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని అన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా వీరి జీవితాలు దుర్భరంగా మారిందన్నారు. భూమిలేని పేదలందరికీ ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలను, ప్రజలను చైతన్యం చేసేందుకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలుజంపాల స్వరాజ్యం, నాయకులు నామాసింగ్, అంజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాయం అభినందనీయం

- ఎంఈఓ బోయిని లింగయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ తన సొంత ఖర్చులతో షూ, టై బెల్టులను పాఠశాల పూర్వ విద్యార్థి కోరుకొప్పుల నరేష్ గౌడ్ అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులందరికీ షూ, బెల్టుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఉన్న పాఠశాల మనందరిది అనుకుని పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరొక ఉపాధ్యాయుడిని పాఠశాలలో నియమించేందుకు తన కృషి చేస్తానన్నారు. ఈ మేరకు పాఠశాల పూర్వ విద్యార్థి ప్రముఖ పారిశ్రామికవేత్త రాష్ట్ర యువజన సంఘం నాయకులు కోరుకొప్పుల నరేష్ గౌడ్ మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తన శక్తి మేరకు పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. పాఠశాల విద్యార్థులందరికీ షూ, టై బెల్టులు అందజేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రుడు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈనెల 31న పదవీ విరమణ పొందుతున్నానని తెలిపారు. ఈ మేరకు దాతను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మడ్డి కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు పి వెంకన్న గౌడ్, శ్రీనివాస నాయుడు తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డులు, బూట్లు పంపిణీ



నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు, బూట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోలు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బేతవోలు గ్రామానికి చెందిన ముస్కుల వీరారెడ్డి సాయిలి నవీన్ వర్మ ఉచితంగా టై బెల్టు ఐడి కార్డు బూట్లు దాతగా ముందుకు వచ్చి ఇవ్వడం పాఠశాలను పాఠశాలలో ఉన్న విద్యార్థులను తమ సొంత ఊరిని బలోపేతం చేయడమే అన్నారు ఇటువంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని తెలిపారు ఇటువంటి మంచి సహకారం అందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారంగా దాతల రూపంలో వచ్చి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు అనంతరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం గురవయ్య గ్రామ పెద్దలు బుట్టల వీరయ్య ఎర్రమల్ల వెంకటేశ్వర్లు పిల్లి వీరమల్లు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు చేయూత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన నడిగోటి సతీష్‌కుమార్ మంగళవారం కార్పెట్లను అందజేయడంతో పాటు పాఠశాలలో బహుముఖ కార్యక్రమాల కొరకు పాపని జయప్రకాష్ రూ.3వేలు, పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని చెన్నని ఇందుశ్రీకి పిట్ట రవీందర్‌రెడ్డి రూ.వేల సహాయం అందజేశారని ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.ఉపేందర్‌జీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మెన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ, గ్రామపెద్దలు పిట్టరాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, వేములసైదులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ అధ్యక్షునిగా రామకృష్ణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్‌ఫోరం, ఆలేరు మండల అధ్యక్షునిగా కొలనుపాక పంచాయతీ సెక్రెటరీ, చింతకింది రామకృష్ణ ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి గా మంటిపల్లి నరేష్, ఉపాధ్యక్షులుగా ఎం.ఇందిర, కోశాధికారిగా సర్వేర్‌నాయక్, సహాయక కార్యదర్శిగా కూరెళ్లి చారిలను ఎన్నుకున్నారు. ఆలేరు మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్ ఎన్నికలలో ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు గణగాని శశికాంత్ గౌడ్, రాహుల్ పాల్గొన్నారు.



'డబుల్' ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

పనులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం బీబీనగర్ మండలకేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన మాట్లాడారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిలువనీడలేని నిరుపేదలు ఇండ్లు, స్థలాల కోసం దరఖాస్తులు పెట్టుకోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి ఇస్తామని చెప్పినా నిర్మించలేదన్నారు. నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉన్న పేదలందరికీ వెంటనే ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు.మండలంలో మూసీనదితో పాటు పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు, రైతులు, వివిధవృత్తులకు సంబంధించిన అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరి సమస్య పరిష్కారం కావాలంటే మూసి జలాలు శుద్ధికరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల కాలుష్యాన్ని నివారించి ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలను మండలానికి అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పంట పెట్టుబడి, రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండలకార్యదర్శి సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఎరుకలి భిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.





కేరళ వరదలను జాతీయవిపత్తుగా ప్రకటించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయవిపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీపీఐ,జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ లు డిమాండ్ చేశారు కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారు, వేలాదిమంది నిరాశ్రయులు అయిన బాధితులకు అండగా నిలవాలని ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మమండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ ,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్ ,పేరబోయిన బంగారు,గుండు వెంకటేష్, మాటూరి మల్లయ్యకె.నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాజపేట

భారతీయ జనతా పార్టీ రేణికుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయనేత్రాలయ ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, సుష్మ డాక్టర్ సుష్మ వారి బృందం గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు చేశారు. అవసరమైన సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు శ్రీనివాస్, బూరుగు శేఖర్‌రెడ్డి, ఐరేని శ్రీధర్, రేగొండ మాధవులు, బండిసిద్ధులు, సిల్వేర్ ఆంజనేయులు, ఆడెపు వెంకటేష్, శ్రీధర్ సంతోష్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీరాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన హర్-ఘర్ - తిరంగా కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీ చేపట్టారు.స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు కాంతులశంకర్, పట్టణ అధ్యక్షులు భోగ శివ, మండల అధ్యక్షులు మధు, తెరల శంకర్, పర్శిచందు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, కమిటీకారి కృష్ణ, నంద గంగేష్,ఐలి సందీప్, ప్రధానకార్యదర్శి కళ్లెంరాజు,పూలహనుమంత్, చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



సారాయి పట్టివేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పక్కా సమాచారం మేరకు రాచకొండ గ్రామంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో 6 లీటర్ల కాపు సారాయిని స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై జగన్ తెలిపారు.ఈ సారాయిని కరంతోతు అనిత(40) సారాయి కాస్తుందని అక్క సమాచారం ఉండడంతో ఆమె ఇంటిని సోదా చేయగా ఇంటి లోపల ఆరు లీటర్ల గుడుంబా (సారాయి) దొరికిందన్నారు.ఇట్టి గుడుంబాను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి ప్రాథమిక పాఠశాలలోని 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఇడెం స్వరూప స్మారక సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇడెం రాధ, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, భిక్షమయ్య, వెంకటయ్య, సువర్ణ, పాఠశాల చైర్మెన్ పులగం సులోచన పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం,ఒత్తిడి నివారణ సెమినార్

నవతెలంగాణ-భువనగిరి

సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర కుటుంబ,ఆరోగ్య శాఖ, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాసం,ఒత్తిడి నివారణ అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డి.పాపిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని వివిధ సమస్యలు ఎదురైనపుడు ఒత్తిడిని ఎలా ఎదుర్కోనాలో దానిని ఎలా నివారించవచ్చో తెలుపుతూ, మానసిక పరిపూర్ణ వికాసం పెంపొందించుకొనే మార్గాలను వివరించారు.జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఇస్తారి మాట్లాడుతూ విద్యార్థులకు చదువే ముఖ్యం కాదని, పరీక్షలలో ఫెయిల్ అయినంత మాత్రాన సర్వం కోల్పోయినట్లు కాదని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యాధికారిణి రమణి మాట్లాడుతూ విద్యార్థులకు మానసికవికాసం పెంపొందించే ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఒత్తిడిని ఎలా జయించాలో తెలుసుకుని మంచిమార్కులు సంపాధించాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డి.పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించాలన్నారు.



శారీరకవికాసం కంటే మానసికవికాసం ముఖ్యమని, ఆత్మనిగ్రహం పాటించాలని, సెల్‌ఫోన్ వినియోగం మానుకోవాలని, విద్య పట్ల దృష్టి నిలపాలని తెలిపారు.విద్యార్థులకు సమస్యలు ఎదురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 14416తేలేమానస్‌ను సంప్రదించాలన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సైక్రియాటిస్ట్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఇస్తారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ బషీరుద్దీన్ , కళాశాల అభివృద్ధి కమిటీ నాయకులు షేక్ హమీద్‌పాషా, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా టీబీ టెస్ట్ కోసం రాజపేట నుండి ట్రయల్ రన్



నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి డ్రోన్ ద్వారా టీబీ టెస్ట్‌కోసం స్పూటంను బీబీనగర్ ఎయిమ్స్ కు తరలించారు. మంగళవారం పలువురి నుండి స్పూటం టెస్టు కోసం సేకరించిన ఉమ్మిని ప్రత్యేక పరికరాలలో ఏర్పాటుచేసిపోవడం టెస్టు కోసం డ్రోన్ ద్వారా బీబీనగర్ ఎయిమ్స్‌కు తరలించిన్నట్లు ఇటీవల బొందుగుల నుండి 8మంది నుండి సేకరించిన ఉమ్మిని టీబీ టెస్ట్ కోసం బీబీనగర్ ఎయిమ్స్‌కు ట్రయల్‌రన్ పంపినట్లు డాక్టర్ శ్రవణ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, మెల్ అసిస్టెంట్ ఉపేందర్, ఆరోగ్యకార్యకర్త అనిత, జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎల్టి శ్రీకాంత్,ఎయిమ్స్ ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు. వృద్ధులు, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు ప్రత్యేక పరిస్థితులలో ప్రయాణించని వారి కోసం ఏర్పాటు చేయనున్నట్లు అందుకోసం ట్రయల్ రన్ చేస్తున్నట్లు డాక్టర్ చెప్పారు.

మున్సిపల్ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని నాగులకుంటను సుందరీకరణ చేయాలని, డ్రయినేజీ మరమ్మతులు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, బోయ యాదయ్య పాల్గొన్నారు.



మాదిగల విజయోత్సవ ర్యాలీకి తరలిని ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మంగళవారం హైదరాబాద్‌లో జరిగే మాదిగల విజయోత్సవ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తరలివెళ్లారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బండారు శివశంకర్,కోళ్ల జహంగీర్,నరికడప మాటూరి ఆంజనేయులు, నరికడప నర్సింగ్‌రావు, పల్లెర్ల బాలస్వామి, బొడ్డుకృష్ణ,దర్గాయి జహంగీర్, దర్గాయి దేవేందర్ పాల్గొన్నారు.

సౌండ్స్ అండ్ లైటింగ్ అసోసియేషన్ నూతనకమిటీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సౌండ్స్ అండ్ లైటింగ్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా దంటిక శ్రీను, ఉపాధ్యక్షునిగా ముత్యాలు, ఎర్రగుంట శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా నరేశ్, కోశాధికారిగా ఎమ్‌డి.ఫరీద్, కార్యదర్శులుగా జెల్లాపాండు, వెంకటేశ్, రంజిత్, కిరణ్, మరికొంతమంది సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమచారి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిధి సేకరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారని వేలాదిమంది నిరాశ్రయులు అయిన బాధితులకు అండగా నిలవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు అన్నారు మంగళ వారం పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె లతీఫ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురిపోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో మంగళవారం ఆగస్టు 15 స్వాతంత్ర్య సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు,ఉపాధ్యాయులు కబడ్డీ ఇతర క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



గౌటె బాలరాజుకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్లు చేపట్టిన ప్రక్రియలో భాగంగా రాజపేట పట్టణానికి చెందిన గౌట్ బాలరాజు స్కూల్ అసిస్టెంట్ హిందీ పదోన్నతి పొందిన సందర్భంగా 1991 -92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపేటలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా అదే బ్యాచ్‌కి చెందిన తమ తోటి మిత్రుడు మహమ్మద్ రహీముద్దీన్ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మిత్రులు అందరూ కలిసి సేకరించిన రూ.25 వేలను అతనికి అంద జేశారు.వివిధ సేవాకార్యక్రమాల గురించి స్నేహితులు చర్చించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు బెజుగంనాగభూషణం, సకినాలలక్ష్మణ్, ఆడెపు పరమేశ్వర్, గౌటెబాలరాజు, నంగునూరి కృష్ణ, కాసోజు పాండురంగాచారి, ఎక్కలదేవి శ్రీరాములు, పొట్టబత్తిని ఉపేందర్, రహిమొద్దీన్, పబ్బోజు శ్రీధర్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన మేకల మహేష్‌కు రూ.38500, ఆరుట్ల శంకరయ్యకు రూ.22500ల విలువైన చెక్కులను చిమిరాల మాజీ సర్పంచ్ తుమ్మల నర్సిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంరిలీఫ్‌ఫండ్ పేదలకు ఆపదలో ఆదుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు దొలజంగయ్య సుర్వి కృష్ణమూర్తి,వోగూరి చంద్రయ్య,కేసానిరమేష్,కేసానిఅంజయ్య, కేసానిచంద్రయ్య గోపాల్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



14, 15వ తేదీల్లో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై ఛాయాచిత్ర ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర సమాచార, ప్రసారమంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్‌బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) ఆధ్వర్యంలో 2024 ఆగస్టు 14-15 తేదీలలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై ఛాయాచిత్ర ప్రదర్శన(ఫొటో ఎగ్జిబిషన్) భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తుందని జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఫొటో ఎగ్జిబిషన్ 2024 ఆగస్టు 14న ఉదయం 10.00 గంటలకు ప్రారంభం కానుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గౌరవఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో తెలంగాణ ప్రాంతం నుంచి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సమరయోధుల గురుంచి సవివరంగా ఫొటో ఎగ్జిబిషన్‌లో వివరించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

జిల్లాలో ఉన్న యువతీ యువకులకు ప్రభుత్వ ప్రయివేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో (ఐటీఐ) 2024- 2025, మూడవ విడత ప్రవేశానికి గాను దరఖాస్తులు ప్రారంభించబడినవని, పొడగించిన చివరి తేదీ 17-08 ఆగస్టు చివరి తేదని ప్రభుత్వ ఐటీఐ కళాశాలల కన్వీనర్, ఆలేరు ఐటిఐ ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు,ఎస్ఎస్‌సీ, క్యాస్ట్ బోనఫైడ్ సర్టిఫికెట్లు ఒకటి నుండి పదవ తరగతి మొదలైన ఆన్లైన్ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో అప్లై చేయాలన్నారు.ఈ అడ్మిషన్లు ఆన్‌లైన్ పద్ధతిన జరపనున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ అడ్రస్ https://iti.telangana. gov.in, సంప్రది ంచాల్సిన మొబైల్ నెంబర్ :9866843920లో సంప్రదించాలన్నారు.

హర్‌ఘర్ తిరంగా

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ లక్ష్మీనారసింహస్వామి డిగ్రీ కళాశాలలో 31 టి బెటాలియన్ ఆదేశానుసారం క్యాడెట్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్,వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేశ్, ఎన్‌సీసీ సీటీఓ దండిపోయిన భాస్కర్, కళాశాల సిబ్బంది ర్యాలీని ప్రారంభించారు.ఎన్‌సీసీ క్యాడెట్స్ కళాశాల నుండి భువనగిరిలోని కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి భారతదేశ పౌరులంతా భిన్నత్వంలో ఏకత్వంలాగా అందరూ జాతీయభావం దేశభక్తితో భారతజాతి ఐకమత్యానికి స్ఫూర్తిగా ప్రతి ఒక్కరి ఇంటిపై విధిగా జెండా అని ఎగురవేయాలని నినాదాలు చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.

జాతీయపతాకాన్ని ప్రతి ఇంటిపైనా ఎగరవేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మన దేశ ఔన్నత్యాన్ని విశిష్టతను చాటే, జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగురవేయాలని తహసీల్దార్ పల్నాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో మంగళ వారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ అధికారి దూడల వెంక టేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో 2022వ సంవత్సరంలో కేంద్ర హోం శాఖ ప్రతి ఇంటి పై జెండా ఎగర వేసుకునే అవకాశం కల్పించిందని వివరించారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద విగ్రహం, పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా తిరిగి పాఠశాలకు వరకు నిర్వహించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల, రావులసత్యనారాయణరెడ్డి, పోరెడ్డిరంగయ్య, పూలనాగయ్య, జె సైదులు,పరమేష్, పసుపులేటి నరేంద్రస్వామి, ఆర్.సైదులు, మేఘరాజు, శ్రీధర్,హేమలత, సత్యనారాయణ, జ్ఞానప్రసూన, స్వర్ణలత, రోహిణి, రాధిక, సుజారాణి,సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత


నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి సోమన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కింద రూ.60 వేలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం డీసీసీ కార్యదర్శి నిమ్మనగోటి జోజి అందించారు. ఈ కార్యక్రమంలో అల్లం వెంకన్న, సుల్తాన్‌వెంకన్న,మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు .

మోడల్‌స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-బొమ్మలరామారం

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు టీచర్లు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రారంభించి12 ఏండ్లు కావొస్తున్నా నేటికీ ఒక్కసారి కూడా బదిలీలు జరగలేదన్నారు. ప్రభుత్వం బదిలీలను వెంటనే చేపట్టాలని,010 ద్వారా వేతనాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, నేషనల్ సర్వీస్ ఇవ్వాలని బొమ్మలరామారం మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలలో భోజన విరామసమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిలువేరు మహేష్, కేదర్నాథ్, శ్రీనయ్య, రూప, సంగీత, పారిజాత,రవిబాబు, శివప్రియ, వినోదరాణి, అన్నపూర్ణ, సింధూర పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 41 మందికి రూ. 14 లక్షల 40 వేల 500 రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సహాయ నిధి ద్వారా పేదలు మెరుగైన వైద్యం పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com

బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-వలిగొండ

మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎంపీడీవోకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడారు.వర్కట్‌పల్లి గ్రామంలో బీపీఎం పోస్టు ఖాళీగా ఉండడం వల్ల గ్రామంలో ఉపాధిహామీ కూలీలు ఆరు నెలలుగా పని చేసిన వారి కూలీ డబ్బులు వారి చేతికి అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.అనేకమంది పెన్షన్‌దారులకు సకాలంలో పెన్షన్లు అందవన్నారు.వెంటనే ప్రభుత్వం, అధికారులు బీపీఎం ఖాళీపోస్టును భర్తీ చేసి కూలీలు, పెన్షన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చేగురినర్సింహ, ఉపాధికూలీలు గుర్రం అంజయ్య, మీసాలఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య బొందయ్య, పోశయ్య బుచ్చయ్య,ఐతరాజు నరసింహ,షేక్ కరీం ,మీసాల గణేష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ లకు అభినందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మహమ్మారి బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించడానికి ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. గంజాయి కి సంబంధించిన 87126 70266 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత, విద్యార్థులను చైతన్యం చేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ని అభినందించారు.భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటీ శంకర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్, స్పందన, పావని, సంపత్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ అడ్మిషన్లు ప్రారంభం

- ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

వివిధ కారణాల చేత చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని మండల పరిసర ప్రాంత వాసులు ఎవరైనా ఆసక్తి,అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపల్లి ప్రధానోపాధ్యాయురాలు రమావత్ లక్ష్మి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది మంచి సదవకాశమని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా సెప్టెంబర్ 10 వరకు అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు.ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఫొటో సమర్పించాలని,ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో,టీసీ, కులధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ డి సుందరయ్య ఫోన్ నెంబర్ 9440927542 సంప్రదించాలని కోరారు.

గీత కార్మికులకు అందరికీ సేఫ్టీమోకులు ఉచితంగా అందించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

జిల్లాలోని గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు ఉచితంగా అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు కోరారు. మంగళవారం యాదగిరిపల్లి కాటమయ్యగుడి వద్ద జిల్లాలోని గీత కార్మికులకు సేఫ్టీమోకులు ఎలా వాడాలో ట్రైనర్లు ఇస్తున్న ట్రైనింగును పరిశీలించడానికి విచ్చేసిన యాదాద్రి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు,బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పి.యాదయ్య,ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దీపిక,మోత్కూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్రారెడ్డి,భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌ను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడూతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని వృత్తి చేస్తున్న 17వేల మంది గీతా కార్మికులకు అందరికీ సేఫ్టీమోకులు ఉచితంగా అందించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి అందరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.



స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మి నర్సింహాస్వామిని మంగళవారం ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయఅధికారులు ఆయనకు స్వాగతం పలుకగా అర్చకులు దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం చేపట్టగా అధికారులు ప్రసాదం అందజేశారు.



వాయనాడ్ వరద బాధితులను కేంద్రం ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకోవాలని విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాను,వరదల వల్ల వందలాది మంది చనిపోయి, ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులను అన్ని వర్గాల ప్రజలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి నర్సింహ, ఏళ్ల మారయ్య, బండారు శంకరయ్య, బూరుగు విజయకుమార్, మామిడి హన్మంతు, జిట్ట రమాదేవి, బొలుగూరి రాధిక, బేబీ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి నిర్మూలన కార్యక్రమంలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

గంజాయి నిర్మూలన కార్యక్రమం పై రైతులకు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని అనుముల మండలం ఏడీఏ శాంతినిర్మల అన్నారు.మంగళవారం మండలకేంద్రం లోని రైతు వేదికలో నిర్వహించిన గంజాయి నిర్మూలన కార్యక్రమంపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులు కావడంతో దేశ భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. దీనిని గుర్తించి కలిగే పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.మారు మూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజా యి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారు లకు సమాచారం అందించా లన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సందీప్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాము,అంజనేయులు,సీతార, తనూజ, రైతులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎంఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పింఛన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మీ, రైతుభీమా, రైతు రుణమాఫీ అందరికీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, రిక్కలసత్తిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, ముటుకులోజు దయాకరచారి, వాకిటి భూపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన నిర్వహణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి



- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల మండలంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, కార్మికులను యథావిధంగా కొనసాగించాలని కోరారు .మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్కే కరీం మునిషా బేగం మాట్లాడుతూ 2024 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పదివేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లెల లక్ష్మమ్మ, ,జీరావత్ సరోజ, పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-చౌటుప్పల్

నేటి యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని చౌటుప్పల్ సీఐ అశోక్‌రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు - మన ఆరోగ్యమే ముద్దు అనే అవగాహన సదస్సును స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి బంగారంలాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులు, ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారంగా మారుతున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వల్ల ఆరోగ్యాలు పాడవడమే కాకుండా కుటుంబానికి ఆర్థికపరంగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సాధారణంగా గ్రామాల్లో అనేక మంది యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే కాకుండా చెడు వ్యసనాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ దీపాజోషి మాట్లాడుతూ పిల్లలకు ఎప్పటికప్పుడు పోలీసు యంత్రాంగం నుండి, విద్యార్థి సంఘాల నుండి ఇలాంటి అవగాహన సదస్సులు మరెన్నో నిర్వహించాలని కోరారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, జనవిజ్ఞాన వేదిక నాయకులు అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనేక మంది విద్యార్థులు, యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలుగా మారి గ్రామాల్లో ప్రమాదకర వాతావరణం తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పోలీసు యంత్రాంగం డ్రగ్స్, గంజాయిపై దృష్టిపెట్టి, జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలని కోరారు. ఈ సదస్సులో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు దోనూరి శ్రావణ్, శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.



భారీ జాతీయ జెండావిష్కరణను విజయవంతం చేయాలి

జనవతెలంగాణ-మిర్యాలగూడ

స్వాతంత్ర్య దినోత్సవం రోజున మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో ఆవిష్కరించనున్న 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ జేఏసీ సేవకుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్, తెలంగాణ గాయని ధనావత్ అరుణ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ కోరారు. మంగళవారం జెండా ఆవిష్కరణ ప్రదేశంలో వారు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యావేత్తలు, సామాజికవేత్తలు, మేధావులు, విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ నాయకులు సిరసనగండ్ల ఈశ్వరచారి, గుండా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి కిరణ్, వసంతాచారి, భీమ్లా నాయక్, ఉపేందర్, షేక్‌జాన్ పాషా పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళి మహోత్సవాలు

నవతెలంగాణ - శాలిగౌరారం

మండలంలోని చిత్తలూరు గ్రామం లో జరిగిన మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు హాజరైన ఎంపీ చామల కిరణ్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు నూక కిరణ్, మాజీ సర్పంచ్ బి. రవి, మాజీ జడ్పీటీసీ ఎర్ర రనీల యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం :ఎస్సై నాగరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చెడు వ్యసనాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని, డ్రగ్స్ లేని జిల్లాగా నల్లగొండలో మార్చడం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ నాగరాజు సూచించారు. మంగళవారం మెడికల్ కళాశాల లో డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ అమ్మిన, తీసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అమ్మాయిలు సోషల్ మీడియా పరిచయాలతో మోసపోయిన ఘటనల అనేకం జరుగుతున్నాయని తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థులు, యువత చైతన్యం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లంమహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వేంకటేష్, పావని, స్పందన, సంపత్, నవదీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు జనజాగరణను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

నేడు సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు జరిగే జన జాగరణను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బరితెగించి కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు పట్టబడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాల చట్టాన్ని సవరించి కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకించాలన్నారు.విదేశీ కార్పొరేట్లకు 5 శాతం పన్ను రాయితీ విరమించాలని కోరారు.వ్యవసాయ బడ్జెట్ రైతులకు అనుకూలంగా సవరించాలని అన్నారు.వ్యవసాయ పరిశోధనలకు అమెజాన్, సిస్జెంట, బేయర్ తో, ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎం.ఎస్.పి చట్టం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.



వయనాడ్ బాధితుల కోసం విరాళాలు సేకరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

కేరళ రాష్ట్రంలో వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయానాడ్‌లో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు సహకరించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు అక్కడ ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజల కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల సేకరణలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సుంకు శీను ,కొండమీది ప్రసాద్ పాల్గొన్నారు.



గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ జె శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలుసమస్యలను తహసిల్దార్‌కు తెలియజేశారు. అంగన్వాడీ బిల్డింగ్ గ్రామపంచాయతీ ఆఫీస్ డ్రైనేజ్ సమస్య వీధిలైట్ల సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజా సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ శాఖ అధ్యక్షులు దొర పెళ్లి మధుగారు రమావత్ లాల్ నాయక్ రామకృష్ణ బండమీది లక్ష్మణ్ ఉన్నారు.



ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీకి తరలిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ వర్గీకరణ సాధించుకుని హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకి స్వాగతం పలకడానికి మంగళవారం స్థానిక తిరుమలగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ విజయోత్సవాలకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతరాజు సురేష్, కందుకూరి శ్రీనివాస్, గోపాల్ దాస్ రమేష్, కందుకూరి చంద్రం, కందుకూరి మహేష్, కందుకూరి సోమేశ్, మహేష్, జేరిపోతుల కొండయ్య, కందుకూరి కోల రవి, కొంగరి సోమల్లు, కారుపాటి నాగార్జున్, పేరాల జగన్, కందుకూరి యాదగిరి పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పును త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో నిర్మితమవుతున్న రోడ్డు వెడల్పు పనులలో తీవ్ర జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు వెడల్పు పనులు అస్తవ్యస్తంగా నత్తనడకన కొనసాగడం బాధాకరమన్నారు. త్వరగా రాకపోవడంతో రాత్రి సమయంలో వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.సుభాష్ రోడ్డు నుండి మల్లికార్జున రైస్‌మిల్ వరకు రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రామన్నపేట శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, రెండు దశాబ్దాలకు పైగా అసంపూర్తిగా ఉన్న ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేయాలని,రామన్నపేట ఏరియా హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా మార్చి అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ, సీనియర్ నాయకులు బాలగొని మల్లయ్య, ఉట్కూరి భగవంతు, గంగాపురం వెంకటయ్య, రచ్చయాదగిరి, ఉట్కూరికృష్ణ, కళ్లెం యాదగిరి, జగన్నాథం కళ్లెం రామచంద్రు, కాడయ్య, చారి, గాలయ్య. తదితరులు పాల్గొన్నారు.



నేడు జాబ్‌మేళా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు బుధవారం ఉదయం 10-30 గంటలకు మిర్యాలగూడ రోడ్డులోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయం, ఐటిఐ క్యాంపస్ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి, ఏఎన్ ఎం, జిఎన్ఎం చదివిన 18 - 35 ఏండ్ల వయస్సు గల స్త్రీ, పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయో డేటా సంబంధిత సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 7893420435, 7095612963 సంప్రదించాలని పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

- డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 15న స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రాలలో పార్టీ అధ్యక్షులు జెండా ఎగురవేయాలని తెలిపారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది..తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు.

'ఆరోగ్య మహిళ'ను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వైద్యాధికారి స్రవంతి

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళ, శనివారాల్లో నిర్వహిస్తున్న 'ఆరోగ్య మహిళ'ను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలను పరీక్షిస్తూ ఆమె మాట్లాడుతూ 'మహిళ ఆరోగ్యం-ఇంటి సౌభాగ్యం' అనే లక్ష్యంతో మహిళలు ముఖ్యంగా ఎదుర్కొంటున్న ఎనిమిది ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిర్లక్ష్యంతో అశ్రద్ధచేస్తే పెద్ద వ్యాధులకు దారి తీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శశిరేఖ, సూపర్వైజర్ జానకమ్మ, ఎంఎల్ హెచ్పిలు ఝాన్సి, పూజ, ప్రియాంక, అనుష, ల్యాబ్ టెక్నీషియన్ హేమబాయి, ఏఎన్ఎంలు వీరమ్మ, సుభద్ర, రేణుక, జయశ్రీ, సైదమ్మ, మాధవి, దుర్గభవాని, ఫార్మసిస్టులు అనిల్, అనుష పాల్గొన్నారు.

వరద కాలువను పునరుద్ధరించాలి



నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఊరకుంటకు వెళ్లే ప్రధాన వరద కాలువను ఆక్రమించుకొని అక్రమంగా పూడ్చి వేశారని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ వరద కాలువను ఆక్రమించుకొని పూడ్చి వేయడంతో దాదాపు పది ఎకరాల దళితుల వరి పొలాలు, బోరు బావుల స్టార్టర్లు నీట మునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గత పది హేను రోజుల క్రితం స్థానిక తహసీల్దార్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు స్పందించి వరద కాలువను పునరుద్ధరించకపోతే రైతులు అందరం కలిసి భారీ ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈదుల అంబేద్కర్ ఈదుల వెంకటేశ్వర్లు ఈదుల మణెమ్మ ఈధుల వీరయ్య బుషిపాక చిన్న సోమయ్య వడ్డే యాదగిరి ఈదుల శ్రీనివాస్ వడ్డే వెంకన్న ఈదుల అన్నపూర్ణ ఈదుల రమ్య ఈదుల కవిత ఈదుల యాకమ్మ పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- ఏడుగురు నిందితుల నుండి 31 తులాల బంగారం, కేజీ వెండి ఆభరణాలు,28 వేల నగదు,హెూండా ఆక్టివా స్కూటీ, ఇనుప రాడ్డు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం
- నిందితులపై నల్లగొండ, జనగామ, రాచకొండ కమిషనర్ పరిధిలో 30 చోరీ నేరాలు



నవ తెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. ఏడుగురు నిందితుల నుండి 31 తులాల బంగారం, కేజీ వెండి ఆభరణాలు, 28 వేల నగదు, హెూండా యాక్టివా స్కూటీ, ఇనుప రాడ్డు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మంగళవారం అయన ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో పక్క సమాచారముతో నల్గొండ సిసిఎస్, తిప్పర్తి పోలీసులు సంయుక్తముగా కలిసి తిప్పర్తి పిఎస్ పరిధిలోని అనిశెట్టి దుప్పలపల్లి క్రాస్ రోడ్ లో (ఎస్ హెచ్-2) వాహనములు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ వైపు వెళ్లచున్న %టూ-05-ఖీం%-4066 నంబర్ గల హెూండా ఆక్టివా స్కూటి పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, పెద్ద సూరారం గ్రామ పరిధిలో గత నెల 30వ తేదీన పగటి పూట ఓ ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేసినట్లు తెలిపారు. స్కూటినీ తనిఖీ చేయగా చోరీ నేరములో దొరికిన బంగారు ఆభరణాలను, నేరములో ఉపయోగించిన ఇనుప రాడ్డును మొదటగా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బంగారు ఆభరణాలను మిర్యాలగూడ లో అమ్మడానికి వెళుతున్నట్లు పట్టుబడిన ఇద్దరు నేరస్థులు తెలిపారని పేర్కొన్నారు. పట్టుబడిన నేరస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ముఠాలోని 4గురు సభ్యులను చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామములో, మరొక నేరస్థుడిని వలిగొండలో అదుపులోనికి తీసుకోవడము జరిగినట్లు వివరించారు. పట్టుబడిన నేరస్థులను అందరిని విచారించగ నేరస్థులు అందరూ ఒక ముఠా గా ఏర్పడి నల్గొండ జిల్లాలో, రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొత్తం 12 నేరాలు చేసినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. నేరస్థులలో ఒక్కరూ మినహా మిగిలిన నేరస్థులు అందరూ నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందినవారని తెలిపారు. వీరిలో గుండెబోయిన మహేశ్, గుండెబోయిన మల్లేశ్ మినహా మిగిలిన వారు అంధరు పాత నేరస్థులని, వీరి పైన గతములో నల్గొండ, జనగామ, రాచకొండ కమిషనరేట్ పిఎస్ పరిధిలలో చోరీ నేరాలు ఉన్నట్లు తెలిపారు.

పట్టుబడిన నేరస్థులు గతములో జైలుకు వెళ్ళినా తమ బుద్ది మార్చుకోకపోగా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారని, అనుకున్న ప్రకారముగా నేరస్థులు వారు తయారు చేపించుకున్న ఒక ఇనుప రాడ్డు సహాయముతో గ్రామాలల్లో, పట్టణాలల్లో తాళము వేసిన ఇండ్లను ఎంచుకొని రాత్రి, పగలు అనీ తేడా లేకుండా చోరీ నేరాలు చేస్తూ పట్టుపడ్డారని వివరించారు. వారిపై ఇప్పటికే పలికేసులు ఉన్నట్లు తెలిపారు. నల్గొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం.జితేంధర్ రెడ్డి అద్వర్యములో శాలిగౌరారం ఇన్స్పెక్టర్ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ రాజు,

సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, లింగారెడ్డి, వహీద్ పాషా, రాము, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో నేరస్థులను పట్టుకోవడం జరిగిందని ఎస్పీ ఈ సందర్భంగా వారిని అభినందించారు.

మరణం బాధాకరమైనా.. ఆయన జీవితం సార్థకం

- అవయవాల దానంతో....మరో నలుగురి జీవితాలలో వెలుగులు నింపిన అశోక్
- కుటుంబ సభ్యుల ఔదార్యానికి... అభినందనల వెల్లువ



నవతెలంగాణ-రామన్నపేట

అన్ని దానాల కంటే అత్యుత్తమైన దానం అవయవదానం... ఎందుకంటే ఏ దానం చేసిన ఆ దానం తాలూకు ఆనందాలను అనుభవించవచ్చు, జీవనంలో సంతృప్తిని పొందవచ్చు. కానీ అవయవ దానం వల్ల దానం చేసిన వారు నలుగురి జీవితాల్లో వెలుగులు నింపుతారే కానీ, దాని ద్వారా వచ్చే సంతోషాన్ని, సంతృప్తి అనుభవించరు.అందుకే వారి జీవితం సార్థకమైనట్లేనని చెప్పొచ్చు...ఇలాంటి దానాలు చేయడానికి ఆ కుటుంబానికి ఎంతో ఔదార్యం, విశాలదృక్పథం ఉండాలి.అలాంటి ఔదార్యాన్ని, విశాలదృక్పథాన్ని రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం (తుమ్మలగూడెం) గ్రామానికి చెందిన రాస అశోక్ (39) కుటుంబ సభ్యులైన భార్య లలిత, కుమార్తెలు వైష్ణవి, వర్షిత, శివ మణికంఠ, తల్లిదండ్రులు పోచమ్మ- వీరయ్య ప్రదర్శించారు.వివరాల్లోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ మూడు రోజుల కింద గజ్వేల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన అశోకుని సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందడంతో కుటుంబసభ్యులు శోకసముద్రంలో ఉన్నప్పటికీ ఔదార్యంతో, విశాలదృక్పథంతో అశోక్ మరణం పలువురికి జీవితాలు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ, కుటుంబసభ్యులు అశోక్ అవయవాలను దానం చేయడానికి తీర్మానించుకుని మరో నలుగురి కుటుంబాలలో వెలుగులు నింపడానికి ముందుకొచ్చి అవయవదానం చేశారు.అనంతరం ఆస్పత్రి యాజమాన్యం, ఉద్యోగులు అధికార లాంచనాలతో గౌరవవందనం చేశారు. అనంతరం భౌతికకాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, మృతదేహాన్ని గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.అశోక్ అవయవాలను దానం చేశారని తెలియడంతో కుటుంబసభ్యుల ఔదార్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నివాళులర్పించిన నాయకులు

ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన రాష్ట్ర అకస్మికంగా మృతి చెందడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి అశోక్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపి, మానవతా దృక్పథంతో అవయవదానం చేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి సాగు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

నవతెలంగాణ -కేతపల్లి



రైతులు గంజాయి సాగు చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తములు ఎస్సై శివతేజ లు హెచ్చరించారు .మంగళవారయండల కేంద్రంలో ఉన్న రైతువేదిక లో మాదక ద్రవ్యలైన గంజాయి మొదలగు వాటి నిర్మూలనపై వ్యవసాయ,పోలీస్ శాఖల సమన్వయంతో రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యలైన గంజాయి మొదలగు వాటిని గ్రామాలలో ఎలాంటి పరిస్థితిలలో రాకుండా చూడాలని, వాటివలన కలిగే నష్టాలను వివరించారు.. కేతపల్లి ఎస్ఐ శివతేజ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాదక ద్రవ్యల సమగ్ర నిర్మూలన కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుసోదరులు అందరు కూడా మాదక ద్రవ్యల నిర్మూలనలో భాగంగా తాము కూడా బాధ్యతగా వ్యవహరించి వీటి నిర్మూలనకు సహకరిస్తామని మరియు యువత పక్కదారి పడకుండా భాద్యత తీసుకుంటామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నాగలక్ష్మి ఎం ఏ ఓ పురుషోత్తం, ఏఈఓలు బాలరాజ్, వీరేష్, ఉమేష్ వివిధ గ్రామాల రైతుసోదరులు పాల్గొన్నార

మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ధర్నా

నవతెలంగాణ- డిండి

మోడల్ స్కూల్ లలో ఉపాధ్యాయులను బదిలీ చేయాలని డిండి మోడల్ స్కూల్ వద్ద మంగళవారం భోజనం సమయంలో ప్లే కార్డులు పట్టుకొని ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మోడల్ పాఠశాలలో గత 11 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని, ఇంతవరకు బదిలీలు చేయలేదన్నారు. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయపరమైన తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్టీఎఫ్ బాధ్యులు సత్యనారాయణ చిత్తలూరి, జిలానీ, రఘు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి, జయంతి, పల్లవి, అనిత, వినుత, జ్యోతి, విజయ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన చెరువులు, కుంటలు నింపాలి

- రైతు భరోసా డబ్బులు వెంటనే వేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రాజెక్టుల నీళ్లు సముద్రం పాలవుతున్నాయని, నల్లగొండ జిల్లాలో చెరువులు కుంటలు నింపడానికి అభ్యంతరం ఏంటో అర్థం కావటం లేదని, యుద్ధ ప్రాతిపదికన చెరువులు కుంటలు నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నల్గొండ మండల కమిటీ సమావేశం కుడతాల భూపాల్ అధ్యక్షా దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలైందని ఇప్పటికే రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని, కానీ ప్రభుత్వం పట్టించుకున్నట్లుగా లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ కి సంబంధించి గ్రామాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని తెలిపారు. రైతులు గ్రీవెన్స్ సెల్ లో ఇచ్చిన దరఖాస్తులకు మోక్షం ఎప్పుడు అని ప్రశ్నించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయి ప్రజల సమస్యలు విస్మరిస్తుందని ఇప్పటికైనా వాటిని పరిష్కరించాలని కోరారు. మండలంలోని రోడ్లు గుంతల మయమయ్యాయని వెంటనే రోడ్ల మరమ్మత్తుకు నిధులు విడుదల చేయాలని శాశ్వత పరిష్కారంగా పక్కా బిటి రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, కొండ వెంకన్న, బొలు రవీందర్, కోట్ల అశోక్ రెడ్డి, గోలి నరసింహ, మల్లెబోయిన లింగస్వామి, కుడుతాల భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

ధరలకనుగుణంగా మెనూచార్జీలు పెంచాలి



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు

నవతెలంగాణ-హాలియా

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా పిల్లల మెనూ చార్జీని పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు.హాలియాలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఎంఈఓ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచుతామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చిందని నేడు కేంద్రీకృత వంటశాల వైపు మొగ్గుచూపుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తున్నారన్నారు. సమయానికి బిల్లులు రాక పుస్తెలతాడు తాకట్టు పెట్టుకుని ఏజెన్సీ నిర్వహిస్తున్నారని గత 24 ఏండ్లుగా నిర్వహిస్తున్నారని వీరందరినీ రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గుడ్లను ప్రభుత్వమే అందించాలని లేదా గుడ్డుకు అదనం బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 54 వేల కార్మికులు ఉన్నారని వీరి సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మమ్మ రామలింగమ్మ, ఇద్దమ్మా, కమలమ్మ,నాగలక్ష్మి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి ఇక్కత్ చేనేత రక్షణ కోసం నివేదిక రూపకల్పన



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఇరవై ఏండ్ల కింద పోచంపల్లి ఇక్కత్ చేనేత వస్త్రోత్పత్తులకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. అయినప్పటికీ రక్షణ లేకుండా పోయింది. చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పడక రమేష్ అన్నారు. మంగళవారం చేనేత ట్రై అండ్ సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.1991 నుండి పోచంపల్లి డిజైన్లు యథేచ్ఛగా మిల్లులు కాపీ చేస్తూ చేనేత వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు.1992లో ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారి వద్దకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వంలో పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమకు చెందిన 100 మంది ప్రతినిధులు వెళ్లి సమస్యను విన్నవించారన్నారు.దీనికి పరిష్కారంగా భౌగోళిక సూచి హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు.2004లో పోచంపల్లి ఇక్కత్ కు ఈ సూచి లభించినా లాభం లేదు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల డిజైన్లు ప్రింటింగ్, డూప్లికేట్ చీరలు, కాటన్ ఫాబ్రిక్స్ వస్త్ర మార్కెట్లను ముంచెత్తుతున్నాయన్నారు.ఫలితంగా సగటు చేనేత కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి మనకు కావాల్సిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో ఒక సమగ్ర నివేదికను రూపొందించాలని నిర్ణయించామని తెలిపారు..ఇక్కత్ చేనేత పరిశ్రమలు కాపాడుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కార్పస్ ఫండు కేటాయించి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు.చేనేత అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించాలని, చేనేత ప్రింటింగ్ చీరల నియంత్రించేందుకు సమస్యలు రాష్ట్రంలో సీఎం కేంద్రంలో ప్రధాన మంత్రి సమస్యను వివరించేందుకు వినతిపత్రాన్ని అందించే కార్యాచరణ రూపొందించేందుకు సమావేశం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల చేనేత సంఘం నాయకులు, మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం, భారత లవకుమార్,చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు అందగట్ల భిక్షపతి, కర్నాటి బాలరాజు, కొయ్యలగూడెం సహకార సంఘం అధ్యక్షులు గడ్డం జయశంకర్, పుట్టపాక అధ్యక్షులు సత్యనారాయణ, చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయం ముందు పార్కింగ్ కోసం స్థలము లేక బ్యాంకు ఖాతాదారులు ఇబ్బంది పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.తమ వాహనాలను రోడ్డుపైన బ్యాంకు ముందు పార్కింగ్ చేయడంతో పాదాచార్లకు, రాకపోకల వాహనాలకు చాలా ఇబ్బందికరం మారింది.ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ పార్కింగ్ లేక వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియడం లేదని రోడ్డుపైన పార్కింగ్ చేస్తే పోలీసులు చలాన్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు వాళ్ళు చొరవ తీసుకొని పార్కింగ్ ఉండేటట్లు చూడాలని, లేకపోతే బ్యాంకును మరో చోటికి పార్కింగ్ స్థలం ఉన్నచోటకు మార్చగలరని కోరారు.అదేవిదంగా బ్యాంకులోని ఖాతా దారులకు నాణ్యమైన సేవలను అందించాలని,సిబ్బందిని పెంచాలని, కౌంటర్ లను పెంచాలని 30వేయిల రూపాయలపైన డబ్బులు కట్టేవారి దగ్గర నుంచి మాత్రమే డబ్బులు బ్యాంకులో జమ చేసుకుంటున్నారని 30వేల రూపాయలకంటే తక్కువ డబ్బులు కట్టాలన్నా, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేయాలన్నా ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చే పథకాలు అన్ని బ్యాంకులతో ముడిపడి ఉంటున్నాయని, బ్యాంకులో డబ్బులువేయాలన్నా, తీయాలన్నా బ్యాంకుమీద నమ్మకంతో ఖాతాదారులు ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తున్నారని,దయచేసి ఉన్నతాధికారులు బ్యాంకు ఖాతాదారుల ఇబ్బందులను గమనించివాటిని తొలగించాలని కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ ను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంఈఓ అరుంధతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని సూచించారు. ఇది సరైనది కాదని, ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దొడ్డి అండాలు మహేశ్వరి, వెంకటమ్మ , దండెంపల్లి పార్వతమ్మ దేబోరా, పుష్పలత, ముత్యాలు, అలివేలు పాల్గొన్నారు.

సాగర్‌ను సందర్శించిన కోదాడ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పాఠ్యాంశ ప్రాజెక్టులో భాగంగా తేజ విద్యాలయ హైస్కూల్ విద్యార్థులు నాగార్జున సాగర్ పర్యాటక ప్రదేశాన్ని సందర్శించారని ప్రిన్సిపాల్ రమాదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని లాల్ బహదూర్ శాస్త్రి కాలువ (ఎడమ కాలువ), నాగార్జున కొండ, బౌద్ధవనం, సాగర్ డ్యాంను తిలకించారు. ఈ పర్యటనను విద్యార్థులకు ప్రాజెక్ట పనిలో భాగం చేస్తామని తెలుగు అధ్యాపకులు గోపిరెడ్డి తెలిపారు.

స్వచ్ఛదనం, పచ్చదనం పట్ల విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు కోరారు. మంగళవారం స్థానిక జి ఆర్ వివేక వాణి విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు 60 ఫీట్ రోడ్ వాణిజ్య భవన్ సెంటర్ వరకు ఫ్లకార్డులతో ప్రదర్శించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛధనం పచ్చదనం ప్రాముఖ్యతను వివరిస్తూమున్సిపల్ ఆఫీసర్‌తో కలిసి విద్యార్థులు పాఠశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ శర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, మున్సిపల్ ఆఫీసర్లు ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ శివప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

క్రీడా వస్తువులు అందించడం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

పాఠశాలకు బోధన సామాగ్రితో పాటు క్రీడారంగ వస్తువులను సహాయం చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత డా. పెండెం కృష్ణ కుమార్ దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, ఆట వస్తువులు, వరల్డ్ మ్యాప్స్, గోడ గడియారం, మరియు క్లాత్ బాగ్స్ అందజేసినట్లు తెలిపారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను బలోపేతమైతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చింతరెడ్డి రామలింగారెడ్డి, అయోధ్య శ్రీనివాస్, ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందజేయాలి

నవతెలంగాణ -పెద్దవూర

రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులు, మందులు విక్రయించాలని,కల్తీ విత్తనాలను విక్రయించి మోసాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఏడీఏ శాంతి నిర్మల అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని ఎరువులు, పర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తన స్టాక్ రిజిస్టర్లు,రసీదులు,ఇన్ వాయిస్ తదితర రికార్డులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రసీదులను తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.బీటి-3 పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని,ఆ విత్తనాలను విక్రయించినా, సాగు చేసినా చట్టరీత్యా నేరమన్నారు. ఫర్టిలైజర్ డీలర్లు ఎరువుల విక్రయాలను ఈపాస్ విధానంతో మాత్రమే కొనసాగించాలని,ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని,లేనిచో ఎరువుల దుకాణ యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి, మతుపదార్థాలను అరికట్టడంలో భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

గంజాయి, మతుపదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎస్ఐ బి .శ్రీను నాయక్ అన్నారు.నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు.డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది సిహెచ్ శ్రీను ,ఎం అంజినాయక్ ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లోబీజేపీఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాలను శుద్ధి చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన లింగస్వామి, బిజెపి మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్ ,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నరసింహ ,సీనియర్ నాయకులు చికిలమెట్ల అశోక్, గంజి గోవర్ధన్ ,గుండాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మా వాటా మాకే పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రముఖ రచయిత,కవి,మాజీ బీసీ కమిషన్ సభ్యులు జూలూరి గౌరీ శంకర్ రాసిన చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పోరు మావాటా మాకే అను పుస్తకాన్ని మండలంలోని రెడ్లరేపాక గ్రామంలోని తాటి వనంలో, మండలంలోని వివిధ గ్రామాలలో పలువురు మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు మార్క సత్యనారాయణగౌడ్, డేగలపాండు, నరేష్కుమార్, కునపురి శ్రీ శైలం, దంతూరి రఘునాథన్ గౌడ్, జువ్వగాని బిక్షపతి గౌడ్,జువ్వగాని సుమన్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్గౌడ్, బంధారపు సత్యనారాయణగౌడ్, దంతూరి శంకర్ గౌడ్, బందారపు కుమార్ గౌడ్, బద్దం రవిశంకర్ గౌడ్, కొండంఅశ్విన్ గౌడ్, బంధారపు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా నరేష్ రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

ప్రెస్ క్లబ్ చింతలపాలెం మండల అధ్యక్షుడిగా యరబోలు నరేష్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్రిక మిత్రులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని, అనంతరం ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి ఉపాధ్యక్షులుగా శశిరెడ్డి నబీ రసూల్ రమేష్ కోశాధికారిగా అబ్దుల్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రసాద్, వీరబాబు, మక్బూల్ బాషా, మునాఫ్, నవీన్ చంటి, నరసింహారెడ్డి, వెంకటేష్, నరేష్, హసన్ పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-చండూరు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అంతటా ఘనంగా జరుపుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అన్నారు. మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ గర్ తిరంగయాత్ర పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు కలిసి తిరంగా యాత్ర ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా నేటి తరానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం సముద్రాల వెంకన్న, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు దోటి శివకుమార్ బిజెపి బూతురాజు శ్రీహరి నరేందర్ రెడ్డి తడకమళ్ళ శ్రీధర్ సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు బొబ్బిలి శివకుమార్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అనపర్తి యాదగిరి జిల్లా నాయకులు పేర్ల గణేష్ సోమశంకర్ మాధగోని స్వామి , ఓబీసీ మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్ చిట్టిపోలు వెంకటేష్ పాల్గొన్నారు.

మోడల్ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి అవసరం

- ఎంపిక చేసిన ఆస్పత్రులలో 15 నుండి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు
- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్య, వైద్య ఆరోగ్య సంక్షేమంలో భాగంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన మోడల్ ఆస్పత్రులలో ఈనెల 15 నుండి ప్రసవాలతోపాటు, చిన్నపిల్లల వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయం నుండి మోడల్ ఆస్పత్రు లలో వైద్య సౌకర్యాలు, జ్వర సర్వే పై జిల్లాలోని వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 16 నుండి వారం రోజులపాటు అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలో జ్వర సర్వే నిర్వహించాలని, గ్రామీణ ప్రాంతంలో ఆశ ,అంగన్వాడి కార్యకర్తలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించాలని, సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లి వివరాలన్నిటిని సేకరించాలని, ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే వారికి చికిత్స అందించడమే కాకుండా, వారికి నయం అయ్యేవరకు ప్రతిరోజు వివరాలు తెలుసుకుని సమర్పించాలని ఆదేశించారు.

మున్సిపల్ ప్రాంతాలలో వార్డ్ అధికారి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాలి.

ఈ నెల 15 నుండి ఎంపిక చేసిన దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రులతో పాటు, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లాలో పైలెట్ పద్ధతిన మోడల్ ఆస్పత్రులుగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఆసుపత్రులో ఈనెల 15 నుండి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించే ఏర్పాటు చేయాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా 24 గంటలు గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు వైద్య చికిత్సలందించడం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఈ డి డి లో నమోదైన వివరాల ప్రకారం ప్రసవాలు నిర్వహించాలని, అదేవిధంగా చిన్నపిల్లలకు సంబంధించిన చికిత్సలు సైతం ఏలాంటి పొరపాట్లు లేకుండా అందించాల్సిందిగా ఆదేశించారు.

పొరపాటులకు తావు లేకుండా వేడుకలు నిర్వహించాలి...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలని, ప్రతి గ్రామంలో, ప్రతి కార్యాలయంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాతీయ పతాక నిబంధనలను పాటించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నవతెలంగాణ-మునగాల

విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు వుండును కృష్ణ అన్నారు. మంగళవారం గ్రామంలోని వివిధ కాలనీల్లో పారిశుధ్యాన్ని పరిశీలించి మాట్లాడారు. గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఏ ఇంట చూసినా చికెన్ గునియా టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాల సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు. తక్షణమే,స్థాని క అధికార యంత్రాంగం స్పందిం చి గ్రామంలోని ప్రతి వీధిలో ము రుగు కాలువలను శుభ్రం చేయిం చాలన్నారు.బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందును పిచికారి చే యాలని తెలిపారు.జ్వర పీడితు లనుసర్వే చేసి వారికి తగిన మం దులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఒత్తిడి గురికావద్దు

సైక్రియాటిస్ట్ డాక్టర్ విజయ్

నవ తెలంగాణ -నార్కట్పల్లి

విద్యార్థులు విద్యను అభ్యసించే క్రమంలో ఒత్తిడికి లోను కావద్దని సైకియాట్రస్ట్ డాక్టర్ విజయ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ బోర్డు చే ఏర్పాటు చేయబడిన విద్యార్థులలో మానసిక రుగ్మతల నివారణ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ఇస్మాయిల్ అధ్యక్షత వహించిన కార్యక్రమానికిముఖ్య అతిథులుగా విచ్చేసిన సైక్రియాటిస్ డాక్టర్ విజయ్ విద్యార్థిని విద్యార్థులలో ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు అయోమయానికి గురి కావడం, ఒత్తిడి,,ఆందోళన, పడంపై విద్యార్థులకు నివారణ మార్గాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిబాబు, నెమత్ సుల్తానా, నడింపల్లి వెంకన్న,నడింపల్లి వెంకటేశ్వర్లు, వీరమల్ల వెంకటేష్, వీరమల్లతేజస్విని, నడింపల్లి సంతోషి, అస్మ, సంజీవ్ ప్రకాష్,విద్యార్థులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-చిట్యాల

రైతులకు మొక్కజొన్న చిరుధాన్యాల సాగులో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరించారు. మండలంలోని ఉరుమడ్ల రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిరుధాన్యాల సాగులో అనుసరించవలసిన మెలకువలను వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మాదకద్రవ్యాలకు ఏ విధంగా బానిస అవుతుంది అనే విషయాన్ని వీడియోలు చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు మోపిన్, కృష్ణకుమారి, మనిషా ,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌కు ఎంపికైన చిట్టి భవాని

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌కు నెల్లూరి చిట్టి భావాని ఎంపికైనట్లు కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిఖ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో నిర్వహించిన డబ్ల్యూపిఎల్ సెలక్షన్‌లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరచి ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌కు కోదాడ క్రికెట్ అకాడమీ మహిళా క్రీడాకారిణి అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన నెల్లూరి చిట్టి భావాని ఎంపికైనట్లు కోచ్ తెలిపారు. ఆగస్టు 14 నుండి ఉప్పల్ స్టేడియంలో జరిగే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొంటుందని తెలిపారు. భవాని గత 8 నెలలుగా కోదాడ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుంది. భవాని ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ డా కొత్తపల్లి సురేష్, చందా శ్రీను, ఖజమీయ, శ్రీకాంత్, జబ్బర్ తదితరులు అభినందనలు తెలిపారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ, అనంతగిరి మండలాలలోని పలు దేవాలయాల ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ తుమ్మల వెంకట చలపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణ పరిధిలోని గుంటి రంగనాథస్వామి దేవాలయం, తమ్మర గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, తమ్మరబండపాలెం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అనంతగిరి మండల కేంద్రంలో రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయాలకు ధర్మకర్తల మండల కి ఆసక్తి గలవారు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ కి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవాలయం ఇన్‌చార్జి ఈవో శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలియజేశారు.

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జ్వర బాధితులను పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని మూసి రోడ్డు పద్మశాలి కాలనీలో జ్వరాలతో బాధపడుతున్న పలువురిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. వారి ఆరోగ్య యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పండ్లు, బ్రెడ్డు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.